# A పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ మొదటి పేజీ చదువుతున్నారు

చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్‌జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

ఆరె పద్మజా చౌదరి

# వాసన రాని పూలు

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.

ఆ పూలు వెన్నెల వేడిగానూ వెన్నెల చంద్రుడు కసిగానూ ఉన్నట్లనిపించింది.

ప్రకృతి ఆహ్లాదకరంగా వుంది కానీ అది మనసును అంటడంలేదు. వాతావరణంలోకి సొగసులతో సంబంధం లేనట్టే వూహలన్నీ చికాగ్గా వున్నాయి.

పిల్లి వెళ్లకుండా వంటింటి తలుపులు గడియవేసి వచ్చింది సౌరభ.

అంతులేని నిరీక్షణలోని బాధ ఆమెకు తెలిసినంతగా మరొకరికి తెలియదని ఆమె గట్టి నమ్మకం. నిట్టూర్పు నణచుకుంటూ ముందు గదిలో సోఫాలో వాలిపోయింది.

ఆమె నల్లని కురుల్లోకి తెల్లని సిరిమల్లెలు వ్యధలో సోలిపోయాయి.

ఆమె కంటి కాటుక్కూడా ఆ తాప భారాన్ని వోపలేక కరిగి.... కరిగి నీరై.... మైరై...

వణుక్కున సౌరభ వెక్కిళ్లను మృదువుగా తుడుచుకుంది.

"ఛ... నేనిలా అయిపోతున్నానేమిటి? ఆయన రాకపోతే నేనుండలేనా" అనుకుంది రోషంగా.

చెయ్యిచాపి ఎదురుగా వున్న వీక్లీ అందుకుంది.

చివరి పేజీమీద ఏదో సోపు ప్రకటనకు ఫోజులిచ్చిన దంపతులు.

ఆమె నడుంమీద అతని చెయ్యి చీరెలా.... వీళ్లంతా ఇలా వూరికే ప్రకటనలివ్వడమేనా? నిజంగానే అన్యోన్యంగా వుంటారా?

ఆమె భర్త ఆమెను వెయిటింగ్‌లో విసిగించడా?

మాస్తూ వుండగానే వచ్చేస్తాడా?

"ప్చ్" నిట్టూర్చింది మళ్లీ.

ఈ రోజు సినిమాకెళ్దాం అనుకుంది తాను. భర్తకు వేరే ప్రోగ్రాం వుందన్నాడు. ఆ ప్రోగ్రాం ఏమిటో ఎప్పుడూ చెప్పడు. అలా అన్నరోజున మాత్రం ఆలశ్యంగా వస్తాడు.

రాగానే ప్రేమంతా వొలకబోస్తాడు.

సౌరభ నిప్పు తగిలిన మైనంలా కరిగిపోతుంది.

ఈ రోజు మాత్రం అలా కరిగిపోరాదనుకుంది.

అతడి ఆగడాలన్నింటినీ అరికట్టాల్సింది.

స్థిరంగా నిర్ణయించుకుంది. ఇకనుండి అతని మాయ మాటలను నమ్మదుగాక నమ్మదు. లొంగదుగాక లొంగదు. ఇలా బేలగా ఎదురుచూడదు.

రాకపోతే పోనీయ్.

అయినా

అసలు రాకేం చేస్తాడు?

ఇలా అనుకునేసరికి సౌరభకు ధయిర్యం పెరిగి స్థయిర్యం చిక్కింది. ముందు గదిలో లైటార్పేసి వెళ్లి పడగ్గదిలో పడుకుంది.

ఆమె వొంటరి తనానికి సానుభూతిగా డన్‌లప్ పరుపులు విలపించాయి. తలగడ ఆప్యాయంగా సలకరించి.

"పిచ్చి పిల్ల" అని వాపోయింది.

* * *

"ఇక వెళ్తామురా " లేవబోయాడు ధీరజ్.

అలా అనడం అది పన్నెండోసారి.

"వెళ్లొచ్చులేవోయ్"

తక్కిన ముగ్గురూ కోరస్.

"మీ ఆవిడ వూరుకోదా?" ఒకరు

"ఏమంటుంది?" మరొకరు

"మా ఆవిడైతే యేమనదు. మోరోవర్ షి విల్ బి వెరీ హాపీ" మూడోవాడు.

"ఎందుకు?" కుతూహలం అందరిలో.

అతడు చెప్పడానికి సిగ్గుపడ్డాడు.

మిగిలిన వాళ్ళు చెప్పమని వత్తిడి చేసారు.

అతడేమీ అనకుండా తన ఖాళీ గ్లాసులో మరో పెగ్గు లిక్కర్ పోసుకుని గుటుక్కున తాగేశాడు.

"ఎందుకేంట్రా, ఎర్రి మొకాల్లారా? ఆ మాత్రం తెలీదూ" అన్నాడు.

ఆ పెళ్లికాని బ్రహ్మచారులిద్దరూ తెల్లమొఖం వేసారు.

ధీరజ్ ముఖం మాత్రం ఎర్రగా మందారంలా మారిపోయింది.

"నే వెళ్తున్నా..."

ఆపై అవకాశం వాళ్ళకివ్వలేదు.

వెనక నుండీ వాళ్లువేసే జోక్సును పట్టించుకోలేదు. ఉషారుగా బజాజ్ ఎక్కి ఇంటి ముఖం పట్టాడు.

వాళ్లు నలుగురూ మిత్రులు.

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు

నలుగురూ నాలుగు ఆఫీసుల్లో పన్జేస్తున్నారు. అవసరం అయితే వొకరివొకరు ఆదుకుంటారు. ఒకరికొకరు కష్ట సుఖాలు చెప్పుకుంటారు. శ్రీలంకలో తమిళుల చిత్రవధలు తీవ్రంగా ఖండించుకుంటారు, పంజాబ్‌లో మండుతున్న అగ్ని గుండాల్ని గూర్చి వాదించుకుంటారు. ఆంధ్రభూమిలో సెంటర్ సెన్సేషన్ కథల్ని వర్ణించుకుంటారు.

అలా అరమరికల్లేకుండా, స్వచ్ఛమైన వాగులా సాగుతోంది వారి స్నేహం. పైపెచ్చు అప్పుడప్పుడు మధురమైన మధువుతో అధరాలను తడి చేసుకొని ఎండిన భావాలను అందులో తడుపుకొని...

ఓహ్!

అలాంటప్పుడు అదొక స్వర్గం.

అవన్నీ ముత్యాల కలశాలు.

వాటి నిండుగా అమృతం.

ఆ ఆనందాన్ని ఆ ఇంద్రలోక సుఖాన్ని వదులుకొని గబుక్కున కొంపకు చేరాలని ఏ వెర్రి బాగులోడు అనుకుంటాడు?

ధీరజ్ కూడా అనుకోడు.

ఆఫ్టరాల్ భార్య ఎక్కడకు వెళ్తుంది?

ఇంట్లోనే వుంటుంది. తానెళ్లే వరకూ ఆమె కంటిమీద రెప్ప వాలదు. తనను చూడగానే లేడిపిల్లలా పెంచుతూ వచ్చి చేతుల్లో వాలిపోతుంది. తన గుండెకు ముఖాన్ని రుద్దుకుంటూ షర్టు గుండీ గీసుకోగానే—

"అబ్బా" అని తనను తోసేస్తుంది.

ఆమె అధరాల్లోని మాధుర్యం

చేతుల్లోని సౌకుమార్యం

నేత్ర సౌందర్యంలోని నిప్పు


హృదయంలోని సౌరభం అతడ్ని ముట్టేస్తాయి. ముంచేస్తాయి.

అతడ్ని అతనిగా వుండనీయవు. అదొక తియ్యని భావం.

వెన్నెల త్రాగినట్లు మనసంతా మత్తెక్కిపోతుంది. ఆ మత్తులో వూహాలన్నీ సోలిపోతాయి.

సౌరభ తలపుల్లోకి రావడం మొదలెట్టాక అతని ఆరాటం అధికమైంది. యాంత్రికంగా స్కూటరు వేగం పెరిగింది. గాలికి పొడి పొడిగా వున్న జుట్టు ఎగిరి, ఎగిరి.... తిరిగి ముఖంమీద పడ్తోంది. ఆ జుత్తును అదుపులో బెట్టే హస్తాలు గుర్తుకురాగానే అతని గుండె కడలిలా పొంగి గగనానికి ఎగరాలని తహతహ లాడింది.

ఇంటి ముందుకొచ్చి స్కూటరు ఆపి 'హారన్' చేసాడు. రెస్పాన్సు




61వ పేజీ చూడండి





## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ, మూడవ పేజీ చదువుతున్నారు

56వ పేజీ తరువాయి

రాకపోయేసరికి గుండె గుభేలుమంది.

అల్లంత దూరాన తన బండి శబ్దాన్నీ తన అడుగుల సవ్వడినీ గుర్తించి ఎదురొచ్చే సౌరభ ఏమైంది? ఆమెకేమైంది?

స్కూటరు దిగి తానె గేటు తోసుకొని లోపలకొచ్చి మళ్ళీ తానే గేటు వేసుకొని తలుపు దగ్గరున్న కాలింగ్ బెల్ నొక్కాడు.

చాలా సేపు సమాధానం లేదు.

ఎప్పుడన్నా అలిగి ఇలా ఆలశ్యం చేస్తుంది కానీ మరీ ఇంత సేపుకాదు. అతనిలో కంగారు పుట్టింది. ఎలుగెత్తి

"సౌరభా" అన్నాడు.

మళ్ళీ బదుల్లేదు. చుట్టూ తిరిగి పడగ్గది కిటికీ దగ్గరకెళ్ళి పిలిచాడు.

కిటికీ తలుపులూ వేసి వున్నాయి. లోపల బెడ్‌లైట్ కూడా వెలుగుతున్నట్టు లేదు. అంతా అంధకార బంధురం. అతని హృదయం లాగానే.

భర్తలు వేళమించి వచ్చేస్తుంటే ఇల్లాళ్ళ వేదన ఇలానే వుంటుందని ఎరుగరు వీరు.

అతని గొంతుకలో రకరకాల వుద్వేగాలు పురులు విప్పాయి.

"సౌరభా... సౌరభా"

ఎట్టకేలకు లోపల దీపం వెలిగిన కాంతి కిటికీ అద్దాల ద్వారా బయటకు ప్రవేశించింది. తేలిగ్గా శ్వాస తీసుకొని ముందువైపు నడిచాడు.

అతడెళ్ళే సరికి తలుపులు తెరవబడ్డాయి. కాని ప్రవేశ ద్వారాన అతని ప్రియాంగన లేదు. అయినా ఫర్వాలేదు. ఈ అలకల కొలికిని కొన్ని క్షణాల్లోనే తన మార్గానికి రప్పించుకోగలనన్న ధీమాతో అతడు లోపలకు వెళ్లాడు.

అంతా నిశ్శబ్దం.

చిరునవ్వుల పరిమళాలు లేవు.

చిరుపాదాల రవళులు వినిపించవు.

సిరిమల్లెలు వికసించవు. సిరి ఇక కనిపించదు.

రసం తీసేసిన ద్రాక్షలా వుంది ఇల్లు. ఇంద్రలోకంలో విరిసిన పారిజాతాన్ని ముకుళించుకు పోయినట్లయింది.

"సౌరభా" అంటూ ఆమె కోసం బెడ్రూంలోకి వెళ్ళాడు. అలనాడు శ్రీకృష్ణుని ఇష్టదేవేరి అలకా గృహంలో నివసించిన తీరులో సౌరభ. మెల్లగా వెళ్లాడు.

ప్రక్కనే కూర్చున్నాడు.

ముందుగా ముంగురులు సవరించాడు. ఆమె చెయ్యి విదిల్చింది.

ఆ చేతినే మృదువుగా పట్టుకున్నాడు. వెక్కిలికి నొక్కుకున్నాడు.

సౌరభ నిరసనగా చెయ్యి లాక్కోబోయింది.

అతని పట్టు బిగిసింది.

"హు!" అని ప్రక్కకు వత్తిగిలబోయింది. సాధ్యం కాలేదు. ఆమె రెండు చేతులూ అతని చేతుల్లో చిక్కిపోయాయి.

అధరం అధరం కలిసి...

మధురం మధురం వొలికి...

ఒక్క క్షణం.

ఆమే యుద్ధంలో నుండి తప్పుకుంది. ఆయుధాలన్నింటిని విసిరేసింది.

ఆ రాజీ చెరుకు రసంకన్నా తియ్యగా వుంది.

ఉన్నట్టుండి "అబ్బా!" అని చీదరించుకుంది సౌరభ.

సుధీర్ అప్రతిభుడయ్యాడు. ఆమెనే వింతగా చూసి—

"ఏమైంది?" అన్నాడు.

ఏమైందో ఆమె చెప్పలేదు. కళ్ల కొసలనుండి అసహ్యకరమైన చూపొకటి జాలువారి అతని మనసు ముడుచుకుపోయేలా చేసింది. అకాలంలో వాడిపోయిన వాసనలేని పువ్వే అయిందది.

అతనిలో రోషం పడగవిప్పి బుసలు కొట్టింది. విసురుగా ఆమె మీదకు వొరిగాడు, కసురుగా కోవా పండును కొరికాడు.

ఆసారి ఆమె పెదాల హరివిల్లు మ్రోగలేదు. కళ్లు మాత్రం చీదర, జుగుప్స, అసహ్యం, రోత ఇలాంటి భావాల్ని కురిపించాయి.

అది చాలు...

నిదురించిన రోషాగ్నిని రగిలించడానికి.

అది చాలు...

ఆ అసహ్యతకు నాందిగా నిలిచిన

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్ కథ
నాల్గవ పేజీ
చదువుతున్నారు
ఈ పేజీ అయిపోగానే
మాగ్‌జైన్ నుంచి
పేజీలు తొలగించి
మీ సెంటర్ సెన్సేషన్
కలెక్షన్ ఫైలులో
వేసుకోండి.

నిజాన్ని తెలుసుకోవాలనుకోవడానికి. ఇద్దరూ చెరో దిశ చూసుకుంటూ చాలా సేపు గడిపారు. ఇద్దరిలోనూ రెండు విభిన్న భావాలు వుచ్ఛస్థితిలో తిష్ట వేసుకున్నాయి.

అతనిలో అభిమానం, కోపం.

ఆమెలో బాధ, జాలి.

చివరకు స్త్రీ హృదయమే ఓడిపోయింది.

అతనికి అభిముఖంగా తిరిగి చెయ్యి అతని ఛాతీమీద వేసింది.

విదిలించి పారేద్దాం అనుకున్నాడు కానీ చేయలేకపోయాడు.

"సా...రీ" అంది చిన్నగా.

ఆ నాదం ప్రమోదమై అతని గుండె గోడల్ని తట్టింది.

"ఎందుకలా చేసావు?" అన్నాడు సూటిగా.

ఆ విషయం గుర్తుకు రాగానే ఆమె భృకుటి మళ్ళీ ముడిపడింది. దగ్గరగా రాబోయిన అతడు, ఆమె ఎడంగా కదలడం చూసి ఆగిపోయాడు. అతనిక్కోపం వచ్చేస్తోంది.

ఆమెకర్థం అవుతూనే వుంది.

మరోసారి వీణను సవరించింది.

అతని గుండె ఝల్లుమంది.

"కోపమా" అంది బేలగా.

అవునో కాదో తెలియనట్టు తల వూపాడు అతడు. అతని పరిస్థితి అతనికే తెలియడంలేదు. ఆమెను మన్నించి మర్చిపోదామన్నా వీలుకానీయడం లేదామెనే.

దగ్గరకు రాబోతుంది... దూరం జరిగిపోతుంది.

"ఏమిటి ఆట?" అనుకున్నాడు.

ఆమెకెలా చెప్పాలో తోచలేదు.

"నాకు పువ్వులు కావాలి" అంది.

పువ్వుకు వాళ్లకోడ్ లాంగ్వేజ్‌లో వేరే పేరుంది.

పువ్వంటే... పెదాలకు పూచే పువ్వు.

తమా లతను అదొక మత్తులో ముంచి లేపే పువ్వు. అది కావాలి ఆమెకు.

ఇష్టంలేే వద్దంటుంది.

అతడు ఈసారి విజృంభించిన వీరునిలా లేచి కొత్త పువ్వును ఉంయబోయాడు.

మళ్ళీ అదే విదిలింపు.

ఈసారి అతనిక్కోపం వచ్చింది.

ఆమెకు దుఃఖం కలిగింది.

"ఎందుకు నన్నిలా వేధిస్తావు?" అన్నాడు అసహనంగా.

"నాకు..."

"...?..."

"నాకు... వాసనలేని పువ్వు కావాలి."

అతనికర్థం కాలేదన్న విషయం అతని తెల్లముఖం చూడగానే తేలిపోయిందామెకు.

"మల్లపూవులు, సంపెంగలూ... ఇవన్నీ వాసనేస్తాయి. అందుకే అందరూ ఇష్టపడ్తారు" అన్నాడు నవ్వు చెప్పే ధోరణిలో.

"మల్లెలూ, సంపెంగలూ సారా వాసనవేయవు"

అతడు నివ్వెరపోయాడు.

చాలా సేపటికి "సౌరభా" అన్నాడు.

"నేను పెట్టుకున్న మల్లెపువ్వులు ఘాటైన కంపు కొడ్తే మీకెలా వుంటుంది? బాత్ టబ్‌లో వేసుకున్న వుడుకులాం వాంతొస్తే మీకెలా వుంటుంది? అంతెందుకు? మాసిన చీర కట్టుకొని వంటింట్లో పట్టిన స్వేదాన్ని కడుక్కోకుండా సరాసరి వస్తే మీకెలా వుంటుంది?"

"సౌరభా.... నేను..."

"పాన్ వేసుకున్నారు. ర్రిఫెషనర్సు వాడుతున్నారు. నిప్పును కొంగులో కట్టుకొని దాచుకోగలరా? అరచెయ్యి అడ్డు పెట్టి..."

"ప్లీజ్" ఆపమన్నట్లు అరిచాడు.

"నాకు మీరిచ్చే పువ్వులు కావాలి. వాసనలేని పువ్వులు కావాలి. ఆ వాసన నా కడుపులో త్రిప్పేస్తోంది. అది నన్ను మీకు దూరంగా వుండేలా వుసిగొల్పుతోంది. ఆ దూరం నాకిష్టం లేదు. దాన్ని చెరిపేసెయ్యండి... ప్లీజ్."

ఆమె కంఠంలో సన్న జీర.

ఆమె కళ్ళలో చిన్న తడి..

అతిగా సాధించాలన్న తాపత్రయం లేదు ఇప్పుడామెలో. నిర్మల హృదయంతో ఎదలోని వ్యథను వెలువరించింది. ఆపై అతనిష్టం.

నిందించాలన్న వాంఛ, నిరసన చేయాలన్న కాంక్ష అతనిలోనూ లేవు. అతనిలోని సంఘర్షణ ఆమెకు తెలియడంలేదు.

ఆమెమీద వేయాలనుకున్న అతని చెయ్యి ఇద్దరిమధ్య గోడలా వుంది.

ఆ రేయి చిన్నబోయింది.

చంద్రుడు త్వరగా అస్తమించాడు.

చీకటి హేళనగా నవ్వింది.

* * *

"ఏంట్రా... సుద్దూ" అన్నారు వొకరు.

"ఏమైంది నీకివ్వాళ?" కోప్పడ్డారు మరొకరు.

"మీ ఆవిడ గొడవ చేస్తోందా?" మూడో వాని వూహ.

దేనికీ ధీరజ్ జవాబివ్వలేదు. తలవెనుక పెట్టిన చేతుల్ని కదిలించలేదు. నిరాసక్తిగా ఎదురుగా వున్న సీసాల్ని చూసాడు.

"తప్పురా... నాన్న. అవి ఏడుస్తాయి" సీసాల్ని వుద్దేశించి. అతనిలో చలనం లేదు.

స్నేహితులు రకరకాలుగా చెప్పి చూసారు. అయినా ప్రయోజనం లేకపోయింది. విసిగి వేసారి "పోరా వెధవా" అని తిట్టారు. అయినా సరకు చేయలేదు.

అతన్ని ఇవన్నీ అంటడంలేదు.

అతని భావ తంత్రుల్ని ఎవరో నిశ్శబ్దంగా సవరిస్తున్నట్టు...

ప్రకృతి వొడిలో వికసించిన పూలన్నీ వొక్కపై తన చేతిని అలంకరిస్తున్నట్టు.

"వెళ్తున్నా" లేచాడు ధీరజ్.

"అంతేనా?" అన్నట్టు చూసాయి వాళ్ల కళ్లు.

"మా ఆవిడకు వాసనలేని పూలు కావాలిట. వెళ్తాలా" అన్నాడు అపాలజెటిగ్గా. వాళ్లు నవ్వారు పెద్దగా.

"ఎవరైనా వాసనున్న పూలడుగుతారు. నీ భార్య చాలా తమాషా మనిషిలా వుందే?" పైకే అనేసారు.

ధీరజ్ పెదాలు విడి బాణాలను దాచుకున్నాయి, లోపలకు నొక్కేసి.

"ఇక్కడ కాదు మరి" అనుకున్నాడు.

"అవును చాలా చిత్రమైన స్త్రీ"

అతని బండి కదిలి వెళ్లిన శబ్దానికి కానీ అతని మిత్రులు తెప్పరిల్లుకోలేదు. తర్వాత్తర్వాత ముఖముఖాలు చూసుకున్నారు.

దాంతో నిమిత్తం లేనట్టు ధీరజ్ బండి ముందుకు దూసుకుపోయింది. అతని అధరాలను చీల్చుకు రాను మన్మథాస్త్రాలు ఉబలాటపడ్డాయి.

**వచ్చేవారం**

**మరో సెంటర్ సెన్సేషన్ ***